క్లుప్తంగా

మొగల్లులో అంగన్‌వాడీ భవనం ప్రారంభం

పాలకోడేరు: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడం వల్ల గర్భిణులు, చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మొగల్లులో కొత్తగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. పీవీఎల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ భవనానికి నాబార్డు రూ.12 లక్షలు, మండల పరిషత్ రూ.1.5 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమల్లోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీటీసీ కాటూరి శాంతకుమారి ఆధ్వర్యాన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, ఎంపీపీ చంటిరాజును సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు(బాబు), వైస్ ఎంపీపీ సోడదాసి నరేష్, సర్పంచులు బొల్లా శ్రీనివాస్, చింతపల్లి చిన్న, పెన్మత్స వెంకటలక్ష్మి, మంతెన బాపిరాజు, నాగ రామకృష్ణంరాజు, ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

సాక్షి, భీమవరం: వచ్చేనెల 9న జరిగే రాజా రామ్మోహన్‌రాయ్ ద్విశత జయంతి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాల బ్రోచర్‌ను భీమవరం ఆర్డీవో దాసి రాజు ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీజేఎస్ ప్రసూన మాట్లాడుతూ 1973లో ఈ కళాశాలను స్థాపించారని, ఎంతో మంది ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది కళాశాల అభివృద్ధికి పాటుపడుతూ వచ్చారని, స్వర్ణోత్సవాలకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు స్వర్ణోత్సవాలకు హాజరవుతున్నారని, ఎంతో మంది దాతలు సహకారాన్ని అందిస్తున్నారని, నవంబర్ 9వ తేదీ వరకు కళాశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు, ధనుంజయరావు, పి.అమూల్యరావు, ఇందుకూరి ప్రసాదరాజు, బీహెచ్ వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలజ్యోతి మూర్తి మృతి



సాక్షి, భీమవరం: తూర్పుకాపు సంఘ నాయకుడు, విద్యావేత్త ఎస్ఎస్ఎన్ మూర్తి (బాల జ్యోతి మూర్తి) అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందారు.

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సంతాపం

వైఎస్సార్ సీపీ నాయకుడు, భీమవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు, తూర్పు కాపు సంఘ నాయకుడు ఎస్ఎస్ఎన్ మూర్తి (బాల జ్యోతిమూర్తి) మరణం తనను కలచి వేసిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం అంకిత భావంతో పని చేసి వైద్యపరంగా ప్రభుత్వాసుపత్రి ద్వారా ప్రజలకు అనేక సేవలందించారని పేర్కొన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని, కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు కలిగొట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఉండి: మండలంలోని కలిగొట్ల సచివాలయ పరిధి కలిగొట్ల, ఆరేడు గ్రామాల్లో గురువారం ఉదయం 9:30 గంటల నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. కార్యక్రమాన్ని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రారంభించి, వైద్య సేవలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

దివ్యాంగుల సంక్షేమానికి కృషి

పాలకోడేరు: జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జీసీహెచ్ ప్రభాకర్ తెలిపారు. బుధవారం పాలకోడేరులో దివ్యాంగురాలైన మంతెన సూర్యకుమారికి టీవీఎస్ ట్రై మోటార్ సైకిల్‌ను ఆయన అందజేశారు. కార్యక్రమానికి హాజరైన తహసీల్దార్ షేక్ హుస్సేన్ మోటార్ సైకిల్ పత్రాలను అందజేశారు.

మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

సాక్షి, భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల 29వ తేదీన భీమవరం బ్యాంక్ కాలనీ శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణ మండపంలో జరిగే మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా మిస్టర్ ఆంధ్రా రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు ఇక్కడ నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కటారి రవిశంకర్, షేక్ ఖాసిం మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి బాడీ బిల్డర్స్ విచ్చేస్తున్నారని, రూ.లక్ష నగదు బహుమతి అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షుడు అల్లు శ్రీనివాస్, రెడ్డి, మోటేపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే వైద్యం ప్రభుత్వ లక్ష్యం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: ప్రజల చెంతకు పాలనసే కాదు.. వైద్యాన్ని కూడా తీసుకువచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశ చరిత్రలో మైలురాయిగా మిగిలిపోతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. స్థానిక మూడు సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం బాలికోన్నత పాఠశాలలో జరిగింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన పీవీఎల్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులకు రావాలంటేనే జనం బయపడే వారని చెప్పారు. ఆ దుస్థితికి చరమగీతం పాడి వైద్యాన్ని ప్రజల చెంతకు చేర్చి ప్రజల కోసమే ప్రభుత్వం అని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏఎన్ఎంలు పరీక్షలు నిర్వహించిన అనంతరం శిబిరాల్లో వైద్యులతో సేవలందించి, ఉచితంగా మందులు అందజేస్తున్నారని చెప్పారు. ఇక్కడ పరిష్కారం కాని రోగులను ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం, శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు ముగ్ధులవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు గుండా సుందర రామనాయుడు, జేసీఎస్ కన్వీనర్లు పుప్పాల పండు, శిరపు శ్రీనివాస్, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, మన్నే లలితాదేవి, ఎండీ జక్కీ,, నాయకులు అంబటి రమేష్, ఎస్కే హుస్సేన్, ఎండీ జహంగీర్, తిప్పా దుర్గాభవాని శ్రీహరి, ఎండీ సిద్ధిక్, ఆలీ, మాబూ, ఊడిగ శ్రీను, వైద్యులు వెంకటపతి రాజు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో 1734 మంది రోగులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కాళ్ల: ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకుడు గుండా సాయి కోరారు. మండలంలోని దొడ్డనపూడి జెడ్పీ హైస్కూల్ నందు బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లి సుబ్బారావు, ఎంపీటీసీ యిర్రింకి కాశీ జగన్నాథం, పార్టీ నాయకుడు కొల్లి రామకృష్ణ, వైద్యులు సునీల్, గులాబ్ రాజ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయ ఏవో ప్రభాకర్, ఆశా వర్కర్లు అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం(ప్రకాశం చౌక్): జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్య సురక్ష శిబిరంలో ఉచితంగా రక్త, బీపీ, షుగర్ పరీక్షలు చేయడంతో పాటు రోగి అనారోగ్య పరిస్థితిని బట్టి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో చేర్చి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గనిశెట్టి సీతారాం, గంటా సుందర్‌కుమార్, గుంటి ప్రభు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఆకివీడు: బాలికోన్నత పాఠశాల ఆవరణలో దివ్యాంగునికి మందులు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



కాళ్ల: దొడ్డనపూడిలో రోగికి జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్‌ను అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

వీరవాసరం: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో సుమారుగా 3,500 వ్యాధులకు పైగానే ఉచితంగా కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యాన్ని అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని బాలేపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకానికి వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తుంటే, ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఎంపిక చేసిన కార్పొరేట్ ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా ఆరోగ్య మిత్రలు ఉంటారని, ఈ పథకానికి సంబంధించి అన్ని వివరాలను తెలిపేందుకు, నమోదు చేసుకోవడానికి ప్రత్యేక విభాగం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్న వ్యాధులకు సీఎం రిలీఫ్ ఫండ్ రాదనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, తహసీల్దార్ ఎం.సుందరరాజు, ఎంపీడీవో జ్యోతి, సర్పంచ్ యర్రంశెట్టి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, రావి పాండురంగారావు, యర్రంశెట్టి సత్యనారాయణ, వెంకటరత్నం, పాల సూర్యనారాయణ, చామకుర్తి దిలీప్, గూడూరి ఓంకార్, మానుకొండ ప్రదీప్, పోలిశెట్టి దాసు, చికిలే మంగతాయారు, నూకల కనకారావు తదితరులు పాల్గొన్నారు.



వీరవాసరం: బాలేపల్లిలో జరిగిన వైద్య శిబిరంలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఆరోగ్యాంధ్రప్రదేశ్ ధ్యేయం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యాంధ్రప్రదేశ్ ధ్యేయంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం అనాకోడేరు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాన్ని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు ప్రారంభించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేల కోట్లతో వైద్య రంగంలో ఫ్యామిలీ ఫిజీషియన్, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు, జగనన్న ఆరోగ్య సురక్ష ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ జుత్తిగ కనకదుర్గా వరప్రసాద్, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వరరావు, అల్లూరి రవికుమార్ రాజు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చెట్టి సత్యనారాయణ, గూడపాటి మిల్టన్, తానింకి బంగారి, పాలపర్తి లలిత కుమారి, పులగం నాగేశ్వరరావు, బోయిన రాముడు, గంగుల సూరి బాబు, కొరశిఖ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం ఉచితం

ఉండి: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వ ప్రజలకు ఉచితంగా అందిస్తోందని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ మహంకాళి అన్నారు. బుధవారం ఉండి నాల్గో సచివాలయ పరిధిలో సర్పంచ్ కమతం సౌజన్య ఆధ్వర్యాన వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులను ఈ శిబిరాలకు రప్పించి ప్రజలకు వైద్యం చేయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, కమతం బెనర్జీ, బడుగు బాలాజీ, సిరికి ఎర్రయ్య, కన్నా సాహెబ్, బూసి వాల్టర్‌లాల్, రాయి సతీష్, మండల ప్రత్యేకాధికారి ఎం.రవి కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ పి.ధర్మతేజ్, పంచాయతీ కార్యదర్శి కె.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం

పాలకోడేరు: అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. మొగల్లు సచివాలయం 1 పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీపీ, షుగర్ వల్ల భవిష్యత్‌లో ఎన్నో అనర్థాలు సంభవిస్తాయని, నలభై ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి నరేంద్ర రాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండలాధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు (బాబు), ఉప సర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, కటిక శ్రీదేవి, జాలే సునీత, పంపన శ్రీను, గోడి భూషణం, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి, పెన్మత్స వెంకటలక్ష్మి, పెన్మత్స నాగ రామకృష్ణంరాజు, నర్సింహరాజు, కోణాల ప్రకాష్, మద్దుల మౌళి, చిగురుపాటి మాణిక్యాలరావు, పాలా రాధాకృష్ణ, శివకోడు హనుమంతరావు, వైస్ ఎంపీపీ సోడదాసి నరేష్, సర్పంచులు బొల్లా శ్రీనివాస్, నేతల వెంకట నారాయణ పాల్గొన్నారు.



పాలకోడేరు: మొగల్లు శిబిరంలో అంగన్‌వాడీ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



భీమవరం అర్బన్: అనాకోడేరులో జరిగిన శిబిరంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ విజయ నరసింహరాజు



ఉండి: గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మెడికల్ కిట్లు అందిస్తున్న సర్పంచ్, ఎంపీపీ, జెడ్పీటీసీ

మహాలక్ష్మీ నమోస్తుతే..

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు భీమవరంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నాల్గో రోజు అమ్మవార్లు మహాలక్ష్మిదేవిగా దర్శనమిచ్చారు. పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్లమ్మ దేవస్థానంలో ఆలయ సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజి పర్యవేక్షణలో అమ్మవారిని మహాలక్ష్మిదేవిగా అలంకరించారు. ప్రధాన అర్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ కుంకుమ పూజలు చేశారు. పంచారామ క్షేత్రంలో కొలువైన శ్రీ పార్వతిదేవిని లలిత త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ ఉమా సోమేశ్వర స్వామివారికి పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి డి.రామకృష్ణంరాజు, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు. నాచువారి సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మవారు మహాలక్ష్మిదేవిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు పవన్, నిర్వాహకులు ఒంటిద్దు బళ్ల సంఘ సభ్యులు పర్యవేక్షించారు. శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీ మహిషాసుర మర్దని అమ్మవారికి శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెంటేవారి తోటలో విజయ కనకదుర్గ అమ్మవారు మహాలక్ష్మిదేవిగా పూజలందుకున్నారు. త్యాగరాజ భవనంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. ఆయా దేవాలయాల్లో అమ్మవార్లను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

గూట్లపాడులో..

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని గూట్లపాడు గ్రామంలో కొలువైయున్న శ్రీ పర్లమ్మ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు సామూహిక పసుపు, కుంకుమ, విఘ్నేశ్వర, గౌరీ పూజలు నిర్వహించారు. భవానీ మాలధారులు ప్రత్యేక పూజలు చేశారు.

పెద్దింటమ్మను దర్శించుకున్న పీవీఎల్

ఆకివీడు: అమ్మవార్లు భక్తులకు ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలు కలుగజేయాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు కోరారు. స్థానిక పెద్దింటి అమ్మవారిని బుధవారం ఆయన దర్శించుకున్నారు. అమ్మవారిని మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులు పూజించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మేకా పార్వతి, దేవస్థాన చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, డైరెక్టర్‌లు కుంకట్ల దానయ్య, సమయమంతుల హేమలత, వాసా పద్మావతి, ఆవాల శ్రీను, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఆకివీడు: ఆర్యవైశ్య కల్యాణ మందిరంలో ధనలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చిన వాసవీ మాత

రూ.15 లక్షలతో అలంకరణ

స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మందిరంలోని వాసవి మాత ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. రూ.15 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. భక్తుల అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. లలితా సహస్రనామ పారాయణం, కుకుమార్చనలు చేశారు.

గజలక్ష్మిగా శ్రీలక్ష్మి

కాళ్ల: మండలంలోని కాళ్లకూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రీలక్ష్మి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 4వ రోజు బుధవారం అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. సహస్రనామ సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భీమవరానికి చెందిన గొట్టుముక్కల అభిలాష్ వర్మ, లక్ష్మీ దుర్గాభవాని, జోగి రామరాజు, నిషిత దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్ దండు వెంకట కృష్ణంరాజు, కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

20న విద్యుత్ అవగాహన సదస్సు

భీమవరం(ప్రకాశం చౌక్): ఆకివీడులోని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 20న ఉదయం 10.30 గంటల నుంచి సీజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ విద్యుత్ అవగాహనా సదస్సు నిర్వహిస్తారని ట్రాన్స్‌కో ఈఈ ఫీర్ ఆహ్మద్‌ఖాన్ తెలిపారు. సదస్సు అనంతరం ఉదయం 11.30 గంటల నుంచి ఆకివీడు అయి భీమవరం రోడ్డులోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారు సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారుల బిల్లుల లోపాలు, ఓల్టేజీ హెచ్చుతగ్గుల సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. సీజీఆర్ఎఫ్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. కాళ్ల, ఉండి, ఆకివీడు, భీమవరం, పాలకోడేరు మండలాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అహ్మద్ ఖాన్ కోరారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ఉండి: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఐటీఐ జిల్లా కన్వీనర్ వి.శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం మండలంలోని ఎన్నార్పీ అగ్రహారం ప్రభుత్వ ఐటీఐ ఆధ్వర్యాన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఉండి జెడ్పీ హైస్కూల్ రోడ్డు, ఎన్నార్పీ అగ్రహారం చర్చ్ పక్క రోడ్డు, ఉండి కాలువ గట్టు ఏరియాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు వెంకటేశ్వరరావును సత్కరించారు. సర్పంచ్ సూరవరపు కనకదుర్గ, వెంకటాచార్యులు, ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత

భీమవరం అర్బన్: క్రీడలతో మానసిక ప్రశాంతతతో పాటు శరీర ధారుడ్యం పెంపొందుతుందని సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్ అన్నారు. భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో బుధవారం సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యాన ఐదు రోజుల పాటు జరిగే జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉన్నమట్ల సామ్యేల్ రాజు, బద్దా రవికుమార్, పాలపర్తి జక్రయ్య, దేవాబత్తుల డేవిడ్ స్పర్జన్, కొయ్యే ప్రవీణ్, యాకోబు, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

బోనాల కలశాలతో గ్రామోత్సవం

కాళ్ల: కోమటిగుంట గ్రామం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. శ్రీదేవీ నవరాత్రులను పురస్కరించుకుని గ్రామంలో బోనాల సంబరాలు బుధవారం వైభవంగా జరిగాయి. రామాలయం కమిటీ ఆధ్వర్యాన సుమారు 150 మంది మహిళా భక్తులు ప్రత్యేక అలంకరణలో, భవానీ మాలధారులు నెత్తిన బోనాలు పెట్టుకుని గ్రామోత్సవం నిర్వహించారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గాదేవికి వెండి కిరీటం బహూకరణ

కాళ్ల: కోమటిగుంట గ్రామంలో వేంచేసియున్న దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. 4వ రోజు బుధవారం అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి విశ్వనాథం, పార్వతి, పెద్దిరెడ్డి శివన్నారాయణ, నాగ శ్రీవల్లి దంపతులు అమ్మవారికి సుమారు రూ.1.30 లక్షల విలువ గల 1,500 గ్రాముల వెండి కిరీటాన్ని బహూకరించారు. దాతలను ఆలయ నిర్మాణకర్త ఎరుబండి రామాంజనేయులు దంపతులు సత్కరించారు.

ప్రజా సంక్షేమం కోసమే పథకాలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: రాష్ట్రంలో ప్రజల అవసరాలను గుర్తించి వారి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మడుగు పోలవరం పంచాయతీ జొన్నలపాలెం 2, లంకలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలుపుతూ, గత నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల అండదండలు ఉన్నాయని తెలిపారు.



మడుగు పోలవరంలో గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గ్రంధి

సమస్యలకు పరిష్కారం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇంటింటికీ తిరుగుతున్న క్రమంలో ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా అధికారులకు పలు ఆదేశాలను జారీ చేసి వాటిని వెంటనే ఆయన పరిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, సర్పంచ్ బీఎస్ పరమేశ్వరరావు, గొలగాని సత్యనారాయణ, పానుకు అశోక్‌బాబు, బండి బాలాజీ, మల్లుల పాటియ్య, జొన్నల రాధాకృష్ణ, విజయ్‌బాబు, ఏఎస్ఎన్ రాజు, ఎన్వీ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ప్రతి ఊరు అభివృద్ధి చెందాలి

వీరవాసరం: ప్రతి ఊరు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మెంటేపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.8.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, ప్రతి సచివాలయ పరిధిలో రూ.20 లక్షల నిధులతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లను కూడా నిర్మించాల్సిన ఆవశ్యకత ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రతి సచివాలయ పరిధిలో ఉన్న అంతర్గత రోడ్ల వివరాలను సేకరించి దశల వారీగా సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టనష్టాలను తెలుసుకుని ప్రభుత్వ పథకాలు వారికి సక్రమంగా అందుతున్నాయో లేదో ఆరా తీయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, తహసీల్దార్ ఎం.సుందర్రాజు, ఎంపీడీవో జ్యోతి, పంచాయతీరాజ్ డీఈ స్వామి నాయుడు, సర్పంచ్ కొల్లా సుధా కృష్ణకుమారి, సాల్మన్, టైసన్, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గూడూరి ఓంకార్, పోలిశెట్టి దాసు, చికిలే మంగతాయారు, నూకల కనకారావు, మానుకొండ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Neravana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam - 530 020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

R.P. No. 50 of 2016 in OA No. 324 of 2012

Union bank of India, Bhimavaram Branch, West Godavari District
Versus
M/s. Sri Lakshmi Tip-Top Decorators & Others
To
(CDR1) M/s. Sri Lakshmi Tip-Top Decorators, rep. by its Partners Sri B.Subrahmanyam & Sri Pilli Appanna, Akividu, W.G.Dist.
(CDR 2) Sri Batchu Subramanyam, Akividu Village, W.G.District.
(CDR 3) Sri Pilli Appanna, Ramanayyapeta, Kakinada, E.G.Dist.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in OA/324/2012 an amount of Rs.35,10,840/- (Rupees Thirty Five Lakh Ten Thousand Eight Hundred Forty Only) along with pendentelite and future interest @ 14.75% p.a. with monthly rests w.e.f. 28/12/2012 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **28/11/2023 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay -
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: 28/09/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer